

కరుణామయి

క రు ణ శ్రీ



సాహితీ సమితి
తె నా లి



కరుణామయి

కల్యాణీ ప్రెస్, తెనాలి.

కరుణామయి

నాటకము

"కరుణశ్రీ"

సాహితీ సమితి
తెనాలి

ప్రథమ ముద్రణము ౧౯౪౮

పేజి 11 నుంచి 50 వరకు

జానకిరాం ప్రెస్, తెనాలి.

DEDICATED

TO

MISS H. NAUGLE



ఈ నాటకంలో

సుశీల — కిశోర్
కాళికాంబ — గోపాలరావు
లక్ష్మి — రామన్న
సరోజినీ దేవి — బిచ్చగాడు
చిట్టి — రహీమ్

డాక్టర్లు

FOREWORD

The Stall Girls High School is one of the few institutions in which the plays produced each year have been written by the members of the staff. "KARUNAMAYI" is written by our Hindi Pandit Mr. Papayya Shastri. This is the second play which Mr. Papayya Shastri has composed and which has been played by our own students, the first being "Nurjahan" which will appear in print at a later date. Mr. Papayya Shastri has a keen dramatic sense and the true instincts of an artist. Both 'Karunamayi' and 'Nurjahan' have high dramatic points, and will, in time, take their places among the better Indian Dramas.

This type of writing began in Stall Girls High School in 1941 at the inspiration of Miss. Hazel Naugle, M. A., Dean of women in Andhra Christian College, at which time the staff wrote its first Christmas play. Miss. Naugle took a keen interest in the art

of creative writing and did much to encourage this gift. She not only worked with Mr. Papayya Shastri in writing the two Telugu dramas mentioned above, but also wrote herself "The Quest" the Christmas play, which was played by our own students in December 1944.

The development of the art of creative writing has been one of the aims of the Management and it is, therefore, with much appreciation that I write these few lines in recognition of what has already been accomplished by a member of the staff of the institution.

Edith E. Eykamp,
PRINCIPAL

GUNTUR

ప్రస్తావన

సాహిత్యప్రక్రియలు తెలుగు భాషలో క్రొత్తగా పైరువెట్టి పండిస్తున్న క్రొత్త పంట నాటిక. సాహిత్యారామసీమకు సౌందర్యం చేకూర్చి దానిని తీపిని పంచే క్రొత్త పరిమళంతో సురభిళం చేస్తున్న సరిక్రొత్త రకం సాహిత్యలతాంతం నాటిక. ఇది నాటికి నాడు క్రమక్రమంగా వింతవింతల నవ్యాంశాలు కలిపి పాఠకహృదయం రంజింపజేసి ఆదరం చూరగొంటున్నది. ఆంధ్రసాహిత్యకళానిలయంలో నాటిక తనకు సముచితమైన గౌరవస్థానం పొందుకొంటున్నది.

రోజురోజుకు తెలుగులో నాటికలు ఎక్కువగా వస్తున్నాయి; కాని చాలవరకవి పుస్తకరూపాన్ని కాకుండా పత్రికలలో ప్రకటన అవుతున్నవే ఎక్కువ. అందువల్ల తెలుగునాటిక గుణాగుణాలు కాని విశిష్టత కాని ఇంకా ప్రస్ఫుటంగా తెలియడాని కవకాశం కలగడం లేదు. అయినా ఈ నాటికలలోని రచనాకౌశలాన్ని గనక గమనించి చెప్పవలసివస్తే తెలుగులో చక్కని నాటికలూ తక్కువే; ఏతద్రచనలో

విఖ్యాతులయిన రచయితలూ తక్కువే అనాలి. నాటక రచనలోని మెళుకువలు తెలిసిన చతురరచయితలు చాలా తక్కువ; వేళ్ళమీద లెక్కించవచ్చు వారిసంఖ్యను. మనస్సును ఆకట్టి పాఠకులకు అనిర్వచనీయమయిన రసానందసుఖం కలిగించే నాటికలు ఇంతవరకు వచ్చినవి బహుకొద్ది. అయినప్పటికీ వీటిని తిలకించినప్పుడు తెలుగులో నాటికకు ముందు ఉజ్జ్వలమయిన భవిష్యత్తు ఉందనే ఆశ కలుగుతూ ఉంటుంది.

నాటిక సీమ ఎంత అపరిమితమయినదో ఇప్పటిదాకా వచ్చిన వస్తూవున్న నాటికలను చూస్తే తెలుస్తుంది. దాని పరిధిలోనికి రాని విషయమే లేదు. జీవితానుభవములోని ప్రతిస్వల్పవిషయమును, జీవిత పథములోని ప్రతిసంఘటనమూ నాటకరచనమునకు అనువయిన వస్తువే. సంఘంలోని అనాచారములను దురభ్యాసములను దోషాలను ఎత్తి చూపి దానిని సంస్కరించడానికీ చక్కని అభ్యుదయమార్గం చూపి సంఘాన్ని నడిపించడానికీ, గొప్ప లక్ష్యాలను ఉంచి సంఘాన్ని తదనుగుణంగా నడిపించి వ్యక్తికి గౌరవించడానికీ, లోకప్రవృత్తిని చిత్రించి గుణాపగుణముల మంచి చెడ్డలను నిరూపించి చూపడానికి — ఒకటేమిటి, నాటిక అన్నిటికీ అమిత ప్రయోజనకారి. దానికి పనికిరానిదీ, అక్కరలేని విషయం లేదు. బహువిధ వ్యాపారప్రవృత్తి అనంతంగా విస్తరించి మనిషికి తీరికా, స్థిమితమూ పూర్తిగా తక్కువవుతూవున్న ఈ

కాలంలో ఖండకావ్యానికీ, చిన్నకథకూ, నాటికకే స్థానం. ఈ మూడింటిలో నాటికకే ఎక్కువ ప్రయోజనకారి రేడియో. రంగాలలో కాలేజీలలో, సంవిధానములలో జరిగేటి, సంఘాలలో పటిమతో ప్రోత్సాహం ఉంటే నాటిక ప్రాధాన్యాంగమై పెరుగుతూ ప్రేక్షకుని ముందుకు తీసుకుపోతూ వుంటుంది.

నాటికను రచియించడమంటే ఎక్కడో కాని పాఠకుని మనస్సును రంజింపజేసి కథ రక్తికట్టించడమే కాదు. దీనికి రచయితకు గొప్ప శక్తి ఉండాలి; అతడు మానసికతత్త్వం తెలిసిన అభిజ్ఞుడూ, కళాతత్త్వవిదుడూ కావాలి; చిన్నపిల్లల ప్రవృత్తి మొదలు పెద్దల నానావిధప్రకృతి వరకూ నిశితమయిన మానసికదృష్టితో పరిశీలించగల ప్రజ్ఞ కావాలి. చెప్పతగ్గ ఇట్టి రచయితలలో 'కరుణశ్రీ' ఒకడు. కాకపోతే నాటికా రంగానికి క్రొత్త వ్యక్తి; అయినా 'కరుణామయి' అనే నాటికను చక్కని ప్రజ్ఞతో రచియించి ఈ రంగముమీద కూడా నాకధికారం వుందని నిరూపించాడు.

'కరుణామయి' ఒక క్రొత్త నాటిక. రచయిత 'కరుణశ్రీ' తెలుగు పాఠకులకు బహువిధములయిన కావ్యరచనలద్వారా సుపరిచితుడే; ఇతఃపూర్వమే ప్రకటితమై, పాఠకలోకాన్ని రంజింపజేసిన 'ఉదయశ్రీ' వలన ఇతోధిక యశస్సంవిరాజితుడైనాడు కూడాను. 'కరుణామయి'ని

రచియించి నాటికారంగానికి మామిడాకుల పచ్చతోరణం కట్టినాడు. ఇది శుభోదర్కం కావాలని నా మనఃపూర్వాశీరక్షతలు.

'కరుణామయి' హృద్యమయిన నాటిక. తొలిప్రయత్నమయినా మలిప్రయత్నం కంటెనూ మిన్నయై, ఎంతో అభ్యాసమయిన రచనలాగున్నది. దీనిలో ముఖ్యంగా చిన్నపిల్లల మనఃప్రవృత్తి ముచ్చటగా చిత్రితమయినది. ఇతివృత్తం అతి సామాన్యమయినది. ఆయాపాత్రల సన్నివేశములూ, సంభాషణలూ ఎరవుతెచ్చి అతికినట్లు కాకుండా క్రమపరిణామంలో సహజంగా మొలిచినట్లున్నవి. ఈ నాటికలో ఏపాత్ర కాపాత్రకే విశిష్టత కుదిరి పాత్రావిష్కరణ చక్కగా జరిగింది. కిశోరునికి తన అక్కయ్యమీద గల ప్రేమ, కాళికాంబకు సవతిబిడ్డమీద గల ఈర్ష్య మొదలయిన వాటిని రచయిత నేర్పుతో చూపినాడు. సుశీలది జాలిగుండె; దీనజనుల యెడను చూసి ఆమె మనస్సు అనుక్షణమూ పరితప్తమవుతూ వుంటుంది. ఆమె మనస్సు ఎంత కుసుమ కోమలమో ఆమె నిశ్చయమూ అంత వజ్రకఠినమే, విచిత్రప్రకృతి. దీనజనులను గూర్చిన వేదనాగ్నిలో పరితప్తమై పవిత్రతా, అంతశ్శుద్ధి గడించుకొన్న హృదయం అవడంచేతనేమో సుశీల యాదృచ్ఛికంగా తన తమ్ముడు కిశోరునితో 'డాక్టరునై బేబీ డాక్టరునై' అని ఏనాడో

ఆడిన మాట అక్షరాలా తన తమ్ముని కష్టాన్ని గా స్వీకరిస్తుంది. తుదకు 'జేబీ-డాక్టర్' రయి తన తమ్ముణ్ణి మతిమంతుని చేసి వాత్సల్యముతో పాటు తన సవతితల్లి మన్నన కూడా చూరగొన్న 'కరుణామయి' అయింది ఆమె. ఈ నాటిక పరిమితిలో చిన్నదయినా ఈ చిన్న వృత్తంలోనే రచయిత వినోదకరము లయిన పాటలు కూర్చి, సందర్భోచితముగా హాస్యరస ప్రసంగాలు అమర్చి తన నేర్పు చూపినాడు. ప్రదర్శిస్తే యిది ప్రేక్షక జన హృదయానురంజనం చేస్తుందని నా నమ్మకం.

మొదటి ప్రయత్నమే ఇంత చక్కగా ఉంది. ముందు ముందు రచయిత తెలుగుభాషకు వన్నె తెచ్చే గొప్ప నాటికలు వ్రాస్తాడనడానికి సందేహం లేదు. ఇంకా చక్కని కృతులు వెలయించి 'కరుణశ్రీ' ఆంధ్ర భాషకు అనర్ఘ సేవ చేసి చిరకీర్తిని సముపార్జించాలని ఆశిస్తున్నాను.

మల్లంపల్లి సోమశేఖర శర్మ
అధ్యాపకుడు (చారిత్రకశాఖ)
ఆంధ్ర విశ్వకళా పరిషత్తు.

సహృదయులతో

మా కరుణామయి వృత్తి అమాయికురాలు. ఎప్పుడూ నలుగురిలోకి వచ్చియెరుగదు. మొన్న మొన్ననే స్టాల్ గరల్సు హైస్కూలు బాలికలతో సావాసం సంపాదించుకుంది. మిస్. ఐకాంప్ మెప్పు పొందింది. ఈ మధ్య "మల్లంపల్లి" మామయ్యగారి మన్నన అందుకొని మంచిపిల్ల అనిపించుకుంది కూడా.

మా కరుణకు పాటలమీదే కాని పద్యాలమీద అట్టే యిష్టం లేదు. ఎప్పుడయినా దారి తప్పి, పొరపాటున మీయింటికి వస్తే చల్లగా మెల్లగా రెండు పాటలు పాడించుకొని మంచి మాటలతో బుజ్జగించి పంపండి.

ఈ అమ్మాయిని దిద్దితీర్చడంలో నాకు చేదోడు వాదోడైన శ్రీమతి మిస్. నాగులు — శ్రీ కొండమాచార్యులు — శ్రీ సన్నయ్య శాస్త్రి — శ్రీ సోమశేఖర శర్మ గార్లకు నా హృదయపూర్వక ధన్యవాదాలు.

కరుణశ్రీ

ఒకటో దృశ్యం

[సమయం రాత్రి ఎనిమిది గంటలు... గోపాలరావుగారి మేడ. క్రింది గదిలో ఒకవైపు పడకకుర్చీ రెండో వైపు పుస్తకాల బీరువా ... నడుంగా నవారుమంచం ... మంచమ్మీద రెండు దిండ్లూ శాలువా వుంటై... కిటికీలోగుండా మబ్బుల్లో పరిగెత్తే చందమామా ముంగిట్లో కాచబూచిన మల్లెపందిరీ కనిపిస్తుంటాయ్. కిశోర్ వొయ్యారంగా వొత్తిగిలి పడుకుని హిందీపుస్తకం చదువుతుంటాడు. సుందరమైన ముఖం... తెలివైన కళ్లు... తెల్లనిచొక్కా—నల్లనిలాగూ... వయస్సు పదో లేకపోతే పదకొండో]

కిశోర్

హమారే దేశ్ కా నామ్ భారత్ హై ... హమ్ ఇసే హిందుస్థాన్ భీ కహతే హైఁ ... (పుస్తకం మూసి లేచి కూర్చుంటాడు) ఎంత చదివినా రాదేం పాఠం? పాఠం రాక పోతే అక్కయ్య గూబలు గుయ్యి మనిపిస్తుందేమో. అక్క వొచ్చేసరికి యీ అయిదుపంక్తులన్నా అప్పగించాలి. లేకపోతే

కిశోర్ వొట్టి మొద్దబ్బాయంటూ ఛీత్కరించి వేళాకోళం చేస్తుంది. (లేచి నుంచుని పుస్తకం తెరచి అటూ యిటూ పచారు చేస్తూ) హిందుస్తాన్ కే ఉత్తర్ మేఁ హిమాలయ్ పహాడ్ హై ... పూరబ్ మేఁ బంగాల్ కీ ఖాడీ హై ... పశ్చిమ్ మేఁ అరబ్ కా సముందర్ హై ... యే దోనోఁ దక్షిన్ మేఁ మిలతే హైఁ (పుస్తకం మూసి గుణించుకుంటూ) యే దోనోఁ...యే దోనోఁ...యే...దోనోఁ ఏమిటబ్బా! (పుస్తకం చూసి) దక్షిన్ మేఁ మిలతే హైఁ. యేంచేసేది? రావడం లేదే యెంత కష్టపడ్డా. (తల గోక్కుంటూ కుర్చీలో కూర్చుంటాడు మళ్లీ లేస్తాడు లోపలికి చూస్తూ) అదుగో కుందేలు పిల్లకు చందమామలు తినిపిస్తూ అక్క రానే వొస్తున్నది. ఇక మేలుకుంటే మన మర్యాద దక్కదు.(ముసుగు పెట్టుకుని మంచమ్మీద నిద్రపోతున్నట్లు పడుకుంటాడు.)

[సుశీల కుందేలు పిల్లకు పప్పులు తినిపిస్తూ వస్తుంది.బక్కపల్చగా వుంటుంది. కొంచెం కోలముఖం. ప్రేమచిందే పెద్దపెద్ద కళ్లు, బుగ్గల్లో ప్రసన్నత ప్రతిబింబిస్తూ వుంది. చెవులకు లోలాకులూ చేతులకు గాజులూ. బుట్టచేతుల పట్టుజాకెట్ మీదుగా ఖద్దరు పేటు కండువా పైట. పైట పిన్ను పక్కగా ముందుకు వ్రేలాడ వేసుకున్న వాలుజడ. జడచివరి పట్టుపేనికను సందిట్లో వున్న కుందేలుపిల్ల ముందరి కాళ్లతో పట్టుకుని పరీక్షిస్తున్నది.]

సుశీల

బుజ్జీ...బుజ్జీ... పప్పులు తింటావా ... సిగ్గుపడతావేం? మా నాన్నవు కదూ...తిను...కాసింతగా...తినమ్మా ... తినవే... నీ చెవు లేపి ... అబ్బో! చాలా పొడుగున్నాయే! నీ వొళ్లు యెంత మెత్తగా వుందే!... నీ మూతేదీ!... (ముద్దు పెట్టుకుంటుంది) ఎందుకూ అంత అమాయికంగా చూస్తున్నావ్? మీ చందమామ దగ్గిరికి పోతావా...వొద్దులే వుండు. చందమామనే యిక్కడికి రమ్మని పిలుస్తాను.

అందాలు చిందేటి చందమామా! ఆను
కుందాము రావోయి! చందమామా!!
మల్లి పందిరి కింద బుల్లి బుజ్జాయుంది
బుజ్జినాన్నకు లాల పోసి పోదువు గాని
చల్లంగ రావోయి! చందమామా!! మెల్ల
మెల్లంగ రావోయి! చందమామా!!

అంత తొందరగా పోతావేం ... ఆకలేస్తున్నదా అయితే...

వెండి గిన్నెలోన వేడి బువ్వెట్టుకొని
బంగారు గిన్నెలో పాయసం పోసికొని

తిందాము రావోయి! చందమామా! నవ్వు
కుందాము రావోయి! చందమామా!!

పిలుస్తుంటే వినిపించుకోకుండా వెళ్ళిపోతున్నావ్ కదూ ... పరేలే పో ...

చక్కన్ని చుక్కల్తో సయ్యాట లాడుతూ
మబ్బు గుర్రాలెక్కి దబ్బున్న పొయ్యేవు
మాటవిని పోవోయి! చందమామా! ఒక్క
మాటు దిగి రావోయి! చందమామా!!

(కిశోరు మధ్య మధ్యన తలెత్తి చూస్తుంటాడు) రావ్వూ...రావ్వూ ...ఏదో పాపం వస్తావుగదా అని పిల్చాను. పోనీలే ...నువ్వు రాకపోతే మాకేం లోటా...మా బుజ్జి మామ కిశోర్ముడు కిశోరూ లేరూ ఆడుకోటానికి. కిశోర్ ! కిశోర్ ! యేడీ? రొఝక్కిడికో వెళ్ళినట్టున్నాడే ... (అటూ ఇటూ చూస్తుంది) ఓహో! యీ మంచం మీద శయనించి వున్నారేం! పాపం...మంచి నిద్రలో వున్నట్టుండే ... పాఠాలు రాకపోతే బాలురికి నిద్రమొగాలు పడడం మామూలేగా...(దగ్గిరికి పోయి మెల్లగా ముసుగు తీసి చూస్తుంది) నిజంగా నిద్రే ... లేకపోతే అరెప్పులు అట్లా

యెందుకు మూసుకుంటాయ్? పెదిమలు కూడా కదలడం లేదు. సరే సందేహం దేనికీ? (కుందేలు పిల్లతో) బుజ్జీ! బుజ్జీ! నువ్వు మెల్లగా యీ ముసుగులోకి పోయి కిశోరు దొంగో దొరో చూచి రావే! (కుందేలు పిల్లను ముసుగు లోపలికి పంపిస్తుంది. కిశోరు వులిక్కిపడి లేస్తాడు.)

కిశోర్

(కళ్లు నలుపుకుంటూ) దొంగ! దొంగ! పట్టుకోండి! పట్టుకోండి!

సుశీల

దొంగ చిక్కాడు. యిక కళ్లు తెరు (చెయ్యి గట్టిగా పట్టుకుంది)

కిశోర్

(కళ్లు తెరచి) యిదేమిటక్కా! నన్నే పట్టుకున్నావ్!

సుశీల

దొంగనేగా పట్టుకోవలసింది?

కిశోర్

నేనేం దొంగతనం చేశానమ్మా?

సుశీల

దొంగనిద్రలు పొయ్యేవాళ్లు దొంగలుగాక దొరలా మరి?

కిశోర్

నిజమైన నిద్రే అక్కా! బలే గమ్మత్తయిన కలొచ్చిందికూడా! చెప్పనా అక్కా! చెప్పనా!!

సుశీల

కలొచ్చిందో లేదో ఆమాట అట్లావుంచి ముందు ప్రొద్దున చెప్పించుకున్న హిందీపాఠం వచ్చిందో లేదో చెప్పు.

కిశోర్

మరే...మరే ... మనిద్దరమే పెద్ద కొండమీదికి ఎక్కుతున్నా మట...ఎంత పెద్ద కొండనుకున్నావ్......

సుశీల

కల సంగతి కట్టిపెట్టి పాఠంమాట ముందు చెప్పు.

కిశోర్

బాగా రాలేదక్కా! అయినా వచ్చిందిలే—

సుశీల

అంటే దానికర్థం?

కిశోర్

అంటే యేమన్నమాటంటే అక్కడక్కడా వచ్చిందన్నమాట.

సుశీల

అదే మన విద్యార్థుల్లో వున్న పెద్ద లోపం. క్లాసులో టీచరు పాఠం అడిగే సమయానికి బాగారాలేదనీ కొద్ది కొద్దిగా వచ్చిం దనీ అంతా రాలేదనీ పుస్తకం మరచిపోయి వచ్చాననీ ఇంకా యేవేవో దొంగ వేషాలు వేస్తారు. అదంతా వీల్లేదు. వెనకటి పాఠాల్లో ప్రశ్నలడుగుతున్నాను. సిద్ధంగా ఉన్నావా?

కిశోర్

రెడీ సార్! కాదు కాదు – టీచర్! (ఎదురు గుండా నుంచుం టాడు. సుశీల కుర్చీలో కూర్చుంటుంది.)

సుశీల

(ఫౌంటెన్ చూపిస్తూ) యహ్ క్యాహై?

కిశోర్

......వహ్ కలమ్ హై.......

సుశీల

(పుస్తకంచూపిస్తూ) యహ్ క్యాహై?

కిశోర్

వహ్ కితాబ్ హై...వహ్ బలహై...యహ్ మంసమ్ హై...

సుశీల

అంతటితో ఆగు! తుమ్ కౌన్ హో?

కిశోర్

మరే...మరే... నేను... ఒక లడకా హూం

సుశీల

అదేమిటి? ఛీ - ఛీ - తప్పు చెప్తున్నావ్

కిశోర్

కాదుకాదు లడికీహూం రైటేనా అక్కా!

సుశీల

(నవ్వుతూ) తప్పు - మైం ఏక్ లడకా హూం. అనిచెప్పాలి. హిమాలయ్ పహాడ్ కహాఁ హై?

కిశోర్

హిమాలయ్‌పహాడ్... హిందూస్థాన్ కే... దక్షిణ్ మేఁ హై...

సుశీల

ప్రశ్న విన్నావా? కిశోర్!...హిమాలయ్ ? ... కహాఁ హై హిమాలయ్?

కిశోర్

అదే...అదే...హిమాలయ్ పహాడ్... హిందుస్తాన్ కే దక్షిణ్ మేఁ... నహీఁ హై.

సుశీల

అచ్ఛా! తో...కహాఁ హై? జల్దీ కహో...

కిశోర్

(సందేహిస్తూ) ...పూరబ్... మేఁ...

సుశీల

ఛీ ఛీ ...దిక్కులుకూడా తెలవు...వు..

కిశోర్

పూరబ్ మేఁ నహీఁ హై... పశ్చిమ్ మేఁ...

సుశీల

వొట్టి జడభరతుడు (నవ్వుతూ చప్పట్లు కొడుతుంది.)

కిశోర్

తొందర పడతావేమక్కా! (ధైర్యంగా) హిమాలయ్ పహాడ్ హిందుస్తాన్ కే ఉత్తర్ మేఁ హై... రైటేనా అక్కా?

సుశీల

యెక్కడా వుండకపోతే యేమయిపోతుంది? పాపం! చాలా కష్టపడ్డావ్! యేదీ బందర్ పాఠం అప్పగించు...

కిశోర్

బందర్ ఏక్ సుందర్ లడకీ హై...బందర్ ఖానాఖాతీ హై... బందర్ మైదానామే ఖేల్‌తీ హై ... ఔర్ బందర్ కుర్సీపర్ బైఠ్‌తీ హై...

సుశీల

షటప్! యిటురా! రావేం? మా నాన్నకదూ...

కిశోర్

[చెవులుకప్పుకుంటూ] నేనూరాను...అందుకేలే...

సుశీల

[నవ్వుతూ] యెందుకూ? ...

కిశోర్

గూబలు గుయ్యి మనిపించటానికి...నాకు తెలుసులే!

సుశీల

చూడూ! నిన్నెందుకొడతానూ? (దగ్గిరికి తీసుకుంటుంది)

కిశోర్

[సిగ్గుపడుతూ] తప్పులు చెప్పాననీ...

సుశీల

చెప్పిందితప్పని తెలుసునుగదా! రా! కూర్చో! మాచిట్టినాన్నవు కదూ నువ్వు! ఎందుకంతభయం? అక్కాయినిక దూ చెప్పనాన్నా! నిన్నెప్పుడయినా కొట్టానా? చూడూ! యిలా పాఠాలు రాకుండా పట్టెమంచాల విూద నిండాముసుగు పెట్టుకుని నిద్ర పోతే రేపుక్లాసులో టీచరు నుంచో పెట్టరూ? అప్పుడు అంత మంది పిల్లల్లో నుంచోడం యెంత అవమానంగా వుంటుంది?

కిశోర్

ఏక్కా! నిజంగా నిద్రకాదక్కా! దొంగనిద్రే ... నిన్ను కొంచెం సేపు గమ్మత్తుచేద్దామని అలాపడుకున్నాను. చూడు అక్కా! రేపటినుంచీ గడగడా వచ్చేటు చదువుతాగా... నాన్న చెప్పా డులే... పెద్దగాచదివితే పెద్దపెద్ద వుద్యోగాలు వస్తాయిట.

సుశీల

అయితే నువ్వు చదువుకుని యేం వుద్యోగం చేస్తావ్?

కిశోర్

నేను చదువుకుని నాన్నలాగా వకీలునవుతా...లేదా జడ్జీనవుతా

కరుణామయి

...కాకపోతే కష్టపడి కలెక్టరన్నా అవుతా... మరి నువ్వో...

సుశీల

నేనా... నేను... కొమ్మమీది కోకిలనౌతాను.

కిశోర్

ఆ దేంటక్కా! నీకు రెక్కలొచ్చి యెక్కడికన్నా యెగిరి పోతావా? మరి నేనెట్లా? ఎగరలేవే...

సుశీల

కిశోర్! అంతా వుద్యోగాలు చేసి వూళ్లేలే వాళ్లయితే మరి వూరికే వుండేదెవరూ? అందరూ పల్లకీయెక్కితే మోసే బోయీలుండద్దూ? చదువుకోవటం సంపాదనకోసమేనా? విద్య విజ్ఞానం సాహిత్యం... తెలిసిందా మానవజీవితంలోని అందాన్ని ఆనందాన్ని అర్ధంచేసుకొని అనుభవించటంకోసం... నేనేమవుతానో విను...

కోకిలనై, వసంతకోకిలనై, నవయుగ
కోకిలనై కొమ్మమీద కూర్చుంటానూ...
రాళ్లన్ని పులకింప... మోళ్లన్ని చిగిరింప
హాయిగ స్వేచ్ఛాగీతులు ఆలపిస్తానూ
కూ... కూ... కూ... కూ...

కిశోర్

నువ్వు కోకిలవన్న కాస్త కోమకి నేనేమయ్యేదీ? నువ్వు కోకిలమ్మవైతే కూవ్ కూవ్... అంటే నేను కాకమ్మనై కావ్ కావ్ మంటాను

కాకివైతే గడ్డలేస్తారు పిల్లలు...

కిశోర్

ఏమయ్యేదీ నేను? తోచింది... తోచింది... విను అక్కా నేనే...

పిల్లినౌతా, తెల్లపిల్లినౌతా, చిన్ని
పిల్లినై నృత్యకింద పీటవేస్తా
పెరుగంత వీధ్చేసి, పాలన్నీ తాగేసి,
మీగడంత మింగేసి, తోకాడిస్తా
మ్యావ్.. మ్యావ్...మ్యావ్

సుశీల

పిల్లినై దొంగ చేష్టలు చేస్తే తోకా చెవులూ కోసి సముద్రాల అవతలికి సాగనంపుతారు. మనం దొంగతనంగా గోడుకోటం నేర్చుకోకూడదు. స్వేచ్ఛగా ప్రజలకు సేవ చేయడం నేర్చుకోవాలి...

డాక్టరున్నా, నే బేబీ డాక్టరున్నా, నే లేడీ
డాక్టర్నై బీదవారి సేవలు చేస్తా
కళ్లకు స్పెట్సు పెట్టి, కాళ్లకు బూటువేసి
స్టెతస్కోపు చేతబట్టి చకచక నడుస్తా
టక్... టక్... టక్... టక్

కిశోర్

నువ్వు డాక్టర్నైతే నేనుయాక్టర్ నవుతా

యాక్టర్నై, సినిమాయాక్టర్నై బ్యూటీఫుల్
యాక్టర్నై స్టేజియెక్కి రాగాల్ దంచేస్తా
పద్యాల్ పాడిస్తా, దర్శాల్ చూపిస్తా,
అటూయిటూ గ్రుక్కతిప్పి అభినయించేస్తా
హాం... హూం... హాం... హూం

(గుళ్లుకేల్చేసి) ఇదిగో యిది నారదుడి ఫక్కీ, (బుద్ధమూర్తి పెట్టి) యిది హనుమంతుడి మూర్తి, (పెదిమ కొరికి కాలు ముందుకేసి) యిది భీముడి కోపం... అక్కాయ్! నా అభినయం ఎట్లాగుంది. వేషానికొస్తానా సినిమాల్లోకి?

సుశీల

అద్భుతంగా వుంది తమ్ముడూ! చూడూ! నీవన్నట్లు మనమంతా యాత్రికులమే... ఈ ప్రపంచమే ఒక నాటక రంగం ... యీ రంగంమీద కొందరు నవ్వుతారు... కొందరు యేడుస్తారు ... యీనాటకాన్ని నడిపించే సూత్రధారుడు యే తెరలో వున్నాడో

[తెరలో బిచ్చగాడూ చిట్టీ కలిసి పాట.]

కరుణామయ మీ జగన్నాటకము
కనుగొనుడీ బాబా! ఓబాబా!! కరుణా!

కిశోర్

యెవరోగాని...యెంత బాగాపాడుతున్నారో విను...

[తెరలో]

అమ్మా! మాదాకవళం తల్లీ!...
పొద్దుటాలనుంచీ బువ్వలేదు అమ్మగారూ...

కిశోర్

పాపం! బిచ్చగాళ్లులాగుందక్కా! లోపలికి పిలవనా?

సుశీల

మీఅమ్మ కోప్పడుతుందేమో...

కిశోర్

అమ్మ రెండు కోట్లు చెప్పడుతుంది? యేంతప్పు చేశామనీ?

[తెరలో]

ఇండుప్పులు మాడిపోతుండె తల్లీ!
ప్రాణ్ణముంటుంద్ది... పట్టెడన్నం పెట్టండమ్మా!

కిశోర్

వాకేయ్ అబ్బీ! రాండి... లోపలికి రాండి...

[బిచ్చగాడూ చిట్టీ లోపలికి వస్తారు చిట్టి ముందు కర్రపట్టుకుని ముసలాణ్ని నడిపిస్తున్నది. బిచ్చగాడి నడుము వంగిపోయింది... నల్లని వొళ్లు, చింపి చొక్కాలోనుంచి దీనత్వంతో తొంగిచూస్తున్నది... మోకాళ్ల పైకి చుట్టుకున్న మురికి పంచ... వయస్సు ధాతకరువు చూసేవుడో చ్చు - చిట్టికి పన్నెండేళ్లుంటాయ్ మెళ్లో పాలపూసలు ...చిక్కుడుగింజలవంటి కళ్లు... నవ్వే చెక్కిళ్లు గడ్డంమీద పచ్చ బొట్టు...పాదాలు అందుకోలేని పాత లంగా ... దరిద్రంగా ముడివేసుకొన్న మురికి రెవిక... చంకకు జోలె...]

సుశీల

కూర్చోండిరా అబ్బీ! యిప్పుడేవస్తాను.

[లోపలికి పోతుంది. బిచ్చగాళ్లు కూర్చుంటారు.]

కిశోర్

వొరేయ్! తాతయ్యా! యీ పిల్లెవరోయ్?

బిచ్చగాడు

నా మనుమరాలే బాబయ్యాగారూ!

కిశోర్

కోకిల పిల్లలాగా పాడుతుందే! అయితే యేం ఖారం చదువు తున్నదీ?

బిచ్చగాడు

బీదోళ్లకూ్కుడు కావాలిగదదొరా! ముందు; తర్వాత సదుగులూ.

[సుశీల పళ్లెంనిండా లడ్లూ పూరీలూ పెట్టుకొని వస్తుంది.]

సుశీల

తినండి! కడుపునిండా తినండి! (బిచ్చగాడి వొళ్లో వేస్తుంది)

చిట్టి

(తింటూ) బలే కమ్మగుందై ... దయగల పామలు ...

బిచ్చగాడు

(సుశీలతో)ఆ అమ్మ బిడ్డవుకదూ! యేలోకంలోవుందో తల్లి;

పల్లీ సేత్తో బువ్వ పెట్టిందా అంటే యింటిల్లిపాదీ తిసేవాళ్లం
(కొన్నిటిని కొన్ని మూటగట్టుకుంటాడు)

సుశీల

అబ్బ! యిందాక పాడావే ఆపాట; మళ్లీపాడవూ వింటాం!

బిచ్చగాడు

అంతకంటేనా! సిట్టీ! యెత్తుకోవే! (యిద్దరూ కలిసి)

కరుణామయుడు మీ జగన్నాటకము
కనుగొనుడీ బాబా! ఓ బాబా! కరుణా
పేదల గుండెల మీద ధనాంధుల
ప్రళయ తాండవము గనుడో బాబా! కరుణా
కొందరి మొగముల పన్నీరూ... మరి
కొందరి మొగముల కన్నీరూ...
కొందరు నవ్వా... కొందరేడ్వా
సుందరమీ నాటకమూ బాబా! కరుణా
మేడలు మిద్దెలు నిత్యములా? యీ
మేనులు సత్యములా?

నేడిచ్చట మరునాడెచ్చటనో

[కాళికాంబ గబగబా లోపలినుంచి వస్తుంది. నొక్కుల జుట్టు, బర్మాముడి, [illegible] పూలు, [illegible] పైకి కట్టుకున్న [illegible] - పల్చని జంపర్ - ఎ[illegible]ముఖంలో అందమూ, అనురాగమూ కూడా [illegible], వయసు ఇరవై అయినా ముప్పై [illegible]]

కాళికాంబ

అర్ధరాత్రి అపరాత్రి [illegible] రేమిటే పాటలు పాడేస్తారేంటి? [illegible] ఎవర్రా మీరు? యేం తెచ్చారు మా యింట్లోకి?

[పిచ్చిగా చూస్తూ చిట్టి లేచినుంచుని సుశీల వైపు జాలిగా చూస్తాడు]

కాళికాంబ

[illegible] లాగా మళ్ళీ పాడతారేం? పాటలు పాడ్డానికి గొంతుంటేగాని మాట్లాడ్డానికి లేదేం? యేమే సుశీ! యెవరు పిల్చారు వీళ్ళని?

సుశీల

(మెల్లిగా) నేనే పిల్చాను పిన్నీ! యేమన్నా పెడదామని.

కిశోర్

పాపం! ఆకలితో "అన్నం అన్నం" అంటూ వాకిట్లో గోల పెడుతుంటే పిల్చామే!

కాళికాంబ

అయితే యేం తగలేశావు వీళ్ల మొహాన?

సుశీల

యేమీ లేదు పిన్నీ! మేం నిన్న తినగా మిగిలినవి కాసిని లడ్లూ పూరీలూ వుంటే పెట్టాను.

కాళికాంబ

జిలేబీ హల్వా మైసూర్ పాకు కూడా చేసిపెట్టలేకపోయినావ్! తేలుకు పెత్తనమిస్తే తెల్లవార్లూ తెగపొడిచిందట. వాళ్లెవరూ? మనమెవరు?

సుశీల

అందరమూ మనుష్యులమే!

కాళికాంబ

ఏమిటీ తలబిరుసు? తినమరిగిన కోడి యిల్లెక్కి కూసిందట. యేముందీ? అన్నం పెట్టినింటికి కన్నం వేసే లక్షణాలు! సొంతసొమ్మయితే గా!

కిశోర్

వీళ్లు బలే బాగా పాడతారే అమ్మా! యీ పిల్ల గొంతెత్తితే అచ్చంగా గ్రామఫోనే.

కాళికాంబ

నువ్వూ మాట్లాడకు! శేష విశ్వనాథా ఆశలెక్కువా! సుశీ! నీపని బొత్తిగా పట్టపగ్గాలు లేకుండా వుంది. నా యింటికి నేనే పెద్దను పిల్లికి పెట్టరా పంగనామా లని యెవరిచ్చారీ అధికారం?

సుశీల

యిందులో అధికారాలూ ఆధిపత్యాలూ యేమున్నయ్యమ్మా! యేదో బిచ్చగాడికి గుప్పెడు పెట్టినందుకు యింత రాద్ధాంతమా!

కాళికాంబ

యేమిటే! నేను రాద్ధాంతాలూ సిద్ధాంతాలూ చేసే గయ్యాళి గంపనా! నువ్వు నంగనాచి రంగమ్మవా! మరి నీ వ్యవహారం మూడు పూలూ ఆరు కాయలుగా వుంది. యింకా యేం పోశావు వీళ్ల మొహాన? ఆ మూటేమిటే? (చిట్టి మూటను దాస్తుంది.) ముంజేతి కంకణానికి అద్దమెందుకూ? వోసే దాసీ! యిలా రావే!

[దాసి లక్ష్మి వస్తుంది. చింపిరితల. మురికిగా వుంటుంది. చేతులకు తెల్లమురుగులు, యిత్తడి కమ్మలు, పాత రవికా గళ్ల చీరా.]

లక్ష్మి

యేందండీ! అమ్మగారూ!

కాళికాంబ

దాని వొళ్ళో మూటేమిటో తియ్యి.

[ఒట్టి దీనంగా సుశీల వైపు చూస్తుంది. లక్ష్మి బలవంతంగా మూట లాగుతుంది. అన్నీ క్రిందపడతై.]

కాళికాంబ

యిదుగో సుశీ! యీ యిల్లు నీదా ... నాదా ...

సుశీల

నీదేనమ్మా నీదే! నాదెందు కవుతుందీ?

కాళికాంబ

అయితే ఈ యింటిమీద అధికారం నాదా? లేకపోతే నీదా?

సుశీల

అన్ని అధికారాలూ నీవే ...

కాళికాంబ

అలాంటప్పుడు నా అనుజ్ఞ లేకుండా నా యింట్లోకి యీ దరిద్ర

ముఖాలు యెందుకు అట్టగ పెట్టాయ్? చెప్పు! చెప్పవేం?

క్రైస్ట్

అమ్మా! అక్కా! యేం కష్టం వచ్చిందే? యింతగందరగోళం చేస్తావ్

కాళికాంబ

యీ గాడిదయింది ... కొత్త యింకోటి వస్తుంది. అసలెవరిచ్చారు ఈ పాడుకీ అధికారం? ఇక్కడ పెద్దవాళ్ళున్నారనే భయంగానా భక్తి వుండక్కర్లేదూ? తల్లిలేనిపిల్లను "అట్లాఅన్నది యిట్లాఅన్న"దని మనసులో యేడ్చిపోతుందని యెంతో వూరుకున్నా. మరీ ఆడిం దాట పాడిందిపాటా అయింది. నేను వేగలేనమ్మా! యీపిల్లతో యింకో నమ్మాయ్! యీరోజా మొదలు నీవిలాంటి పిచ్చి పిచ్చి చేష్టలు చేశావంటే మర్యాద దక్కదు. పోరా! ముష్టి వెధవా! అట్లాచూస్తావేం మిఠాగుడ్లు పెట్టుకుని? పో! పో!

బిచ్చగాడు

లోకంలో జీవకలూ వున్నారు; రాక్షసులూ వున్నారు. రావే! సిట్టీ! పోదాం రా!

[బీదల గుండెలమీద ... పాడుతూ వెళ్ళిపోతాడు.]

కాళికాంబ

యేడిశావులే పోవోయ్! యిలాంటి వేదాంతాలు చాలావిన్నాం

యేముంది వెధవలకు పెడితే పెళ్లి లేకపోతే శ్రాద్ధం! లక్ష్మీ! యివన్నీ పోగుచేసి పట్టుకెళ్లి సైడ్ కాలువలో పారేయ్! యిక్కడ పసుపునీళ్లు చల్లు. కిశోర్! అన్నానికి పద! యేమమ్మా! నువ్వు గూడా దయచేయ్! యే పాటు తప్పినా సాపాటు తప్పదుగా! (విసురుగా వెళ్లిపోతుంది.)

[దాసి అన్నీ పోగుచేసుకొని దర్జాగా రెండోవైపుకు వెళ్లుతుంది. అక్కా తమ్ముడూ బిక్క మొగాలతో ఒకర్ని ఒకరు చూచుకుంటూ వుంటారు.]

కిశోర్

అమ్మ మంచిదికాదు ... గయ్యాళి ...

సుశీల

... ...

కిశోర్

పెద్దపులి ... శూర్పణఖ ... ఆడ హిట్లర్.

సుశీల

కిశోర్

యెప్పుడూ నిన్ను కోప్పడుతూనే వుంటుంది.

సుశీల

[పొంగివచ్చే కన్నీళ్లు తుడుచుకుంటుంది.] కిశోర్ !

కిశోర్

(దగ్గిరికివచ్చి) అక్కా! యేడుస్తున్నావా? చూడూ!

సుశీల

(కిశోరుని కావలించుకొని) కిశోర్! కిశోర్!

కిశోర్

(గడ్డంపట్టుకుని బతిమాలుతూ) అక్కా! అక్కా! వూరుకో! నాన్న మద్రాసునుంచి వచ్చాక అన్నీ చెప్పి అమ్మనుకొట్టిస్తాగా!

సుశీల

వుత్తపిచ్చినాన్నవు! నీకేమీ తెలీదు. నేనీయింట్లో వుంటం మీ అమ్మకు యేమీయిష్టంలేదు. నన్ను నీచాతినీచంగా నిందిస్తున్నది. యెంత వోర్చుకుందామన్నా నాకుమాత్రం అభిమానం లేదూ?

కిశోర్

ఏడవ్వాకక్కా! రేపో మాపో నాన్న రానేవస్తాడు ... నే నున్నాగా నీకేంభయం ... పద అన్నానికి ...పోదాం

సుశీల

వొద్దు నాన్నా! వొద్దు. నాకాకలిలేదు.

కిశోర్

ఛీ! అదేమిటే! నువ్వు తినకపోతే నేనూ తినను. రావూ! రావూ! రాకపోతే పెద్దవాట్టే ... తమ్ముణ్ణి కాదూ! నా మాట వినవూ! తమ్ముడి మాట వినని అక్క యే వూళ్లో ఐనా వుంటుందా? పోదాం పద;

[బలవంతంగా తీసుకెళ్తాడు.]

[మెల్లిమెల్లిగా తెర.]

రెండో దృశ్యం

[సమయం పగలు పదకొండుగంటలు. సుశీల చదువుల గది. బల్లమీద పుస్తకాలు చిందరవందరగా పడివున్నాయి. ఒక పక్క సుశీల హార్మోనియం వాయించుకొంటూ కూర్చుంటుంది. ముఖం ఎంతో చిన్నబోయింది. నిన్నటి పాట జ్ఞాపకం తెచ్చుకుంటూ రీడ్సుమీద పలికిస్తుంటుంది]

కరుణామయ మీదగన్నాటకము ... కరుణా

మయమీ ... కరుణా ... కరుణా ...

నేడిచ్చట మరునాడెచ్చటనో ... నేడిచ్చట ...

ఎంతజాలిగా పాడావు నిన్న...(ఆవులిస్తూ) వ్రేళ్లుపడటంలేదు అమ్మ! నిద్రవస్తూన్నది ... (హీనరాగంతో)

కొందరి మొగముల నవ్వేరూ మరి

కొందరి మొగముల కన్నీరూ...

(హార్మోనియంమీద వాలి నిద్రపోతుంది)

[కిశోర్ ప్రవేశిస్తాడు]

కిశోర్

సోమ ... మంగళ ... బుధ ... మూడురోజులు. రేపు గురు వారం ... నాన్న నాలుగురోజుల్లో వస్తానన్నాడుకదూ ... అక్క రాత్రి అన్నం తినలేదు. ఎట్లావుంది? ఎన్ని విధాల చెప్పినా ఎంత బ్రతిమాలినా 'ఊహూ' అంటుంది. పొద్దుటినుంచి కాఫీ కూడా తీసుకోలేదు ... నాన్నవచ్చి నన్ను కోప్పడతాడేమో! అక్కా! అక్కా! యింకా యిక్కడ నిద్రపోతున్నది ... జుట్టంతా చూడు ఎట్లా రేగిందో (సరిచేస్తాడు) అక్క లేచే సరికి హోటలుకెళ్లి ఏమన్నా ... (జేబుతడుముకొని) డబ్బుల్లేవే ...

[తెరలో పాట]

పండ్లు పండ్లండోయ్
పండ్లు పండ్లండోయ్
రాజా పండ్లండోయ్ తాజా పండ్లండోయ్
నాగపూరు కమలాపండ్లూ పాలకోలు బత్తాపండ్లూ॥
సిసలైన సేక్కర్ కేళీ అసలైన దేశవాళీ
కేలే లేలే కేలే లేలే పీలే పీలే కేలే లేలే

కిశోర్

ఏయ్! పండ్ల మనిషీ! రా! యిలారా! లోపలికిరా!

[రహీమ్ ప్రవేశిస్తాడు. ఆకుపచ్చగళ్ళలుంగీ అంగరఖా మీద వేస్ట్ కోటు; గుండీలేవు. కుచ్చుటోపి. ఎడంబుజంమీద పళ్ళికలో రకరకాల పండ్లు. కుడిచేతులో వెదురుపుల్ల]

రహీమ్

క్యా మహారాజ్! హేమ్టి హిమ్మంటార్...

కిశోర్

బేరం చెప్పవోయ్ ముందు. మామిడిపండ్లెట్లా?

రహీమ్

[గంప దింపుకొని] మావ్డి పళ్లా ఏక్ డజన్. ఏక్ రూపాయ్. హాప్టే బేరం ...

కిశోర్

అరడజను అర్ధరూపాయి కిస్తావా? లేదా?

రహీమ్

తీస్కో జీ పంతుల్! [ఆరు కాయలు తీసియిస్తాడు]

కిశోర్

[ఒళ్లోమీద పెడుతూ] అంతేగా! ...పొరపాటున్నానే... ఏయ్ అబ్బీ! రూపాయండ్లు నాకొద్దు. గట్టిగావున్నాయ్!

మాష్ట్రా పండుల్ కొనే మొక్కో యిది!

కిశోర్

పోకిరీగాని యివి తీసుకుని వీటికి బదులు చక్రకేళీ లివ్వు.

రహీమ్

మీకీ యెట్టిదా హిమంపుండే పాటీ తీస్కొండి. పర్వానై. డజన్ పన్నెండు అణా... [డజను చక్రకేళిస్తాడు]

కిశోర్

[పండ్లు తీసుకొని కర్చీలో కూర్చుని] ఈ నాలుగూ అక్కకూ, ఈ నాలుగూ నాకూ, యీ నాలుగూ రంగడికీ — పాపం అక్క అన్నం తినలేదుగా... నావాటిల్లో అక్కకు రెండిస్తా. అప్పుడు మొత్తం అక్కకెన్ని? ఒకటీ... రెండూ... మూడూ......

రహీమ్

నాకీ సంపండి పంతుల్!

కిశోర్

తలుపు తీసేవుందిగా...

రహీమ్

హాయ్! డబ్బుల్? డబ్బులెక్కే యిచ్చింది లేదూ

కిశోర్

యేం డబ్బుల్? ...డబ్బుల్...డబ్బుల్...సబ్బుల్

రహీమ్

పళ్ల డబ్బుల్ పండ్లూ! బడే ఖరాబ్ లడ్కే వుండాను

కిశోర్

యేం పళ్లు అప్పీ! నీ పండ్లు నీ నోట్లో వున్నై. నా పండ్లు నా నోట్లో వున్నై. చూడూ! [వెక్కిరిస్తాడు]

రహీమ్

అరే! అరే! అప్పీ పళ్ళూ కాజేసి నోటిపళ్లు చూపిస్తావ్!

కిశోర్

అరటోయ్! అరటిపండ్లకు బదులు మామిడిపండ్లిచ్చావుగా!
ఎప్పుడూ యిలా పండ్లమ్మిన మొఖమేనా యిది?

రహీమ్

అయితే మడ్డీ పండుల్కి డబ్బుల్ దేవ్!

కిశోర్

నీ మామిడిపండ్లు నీకేయిస్తినిగా! ఒక్కటయినా తిన్నానా!

రహీమ్

హాయ్! హెంత మోసం! పైసా యిస్తావా లేమా [కిశోర్ చేతిలో పండ్లు లాక్కోబోతాడు]

కిశోర్

(పెద్దగా) చూడు అక్కా!

సుశీ

[వులిక్కిపడి లేచి] ఏమిటి కిశోర! ఆ మనిషెవరు? యీ పండ్లెక్కడివి?

రహీమ్

సూడండీ హమ్మాయ్ గారూ! సెక్కర్ కేక్‌ల్ కాని టక్కర్ సేస్తాడ్!

సుశీల

తమ్ముడూ! యేమిటీగోల? యెంతివ్వాలి ఆ మనిషికి?

రహీమ్

పన్నెండు అణాల్

సుశీల

యివిగో! తీసుకో [డ్రాయరు సొరుగులోనుంచి తీసియిస్తుంది]

రహీమ్

బడీ ఖుశాల్ లడికీ వున్నది, సలామ్! [వెళ్తాడు]

సుశీల

చూడు! తమ్ముడూ! పాపం అలా కష్టపడి అమ్మకొని పొట్ట పోసుకుండేవాళ్ళని మోసం చెయ్యడం తప్పు గాదూ?

కిశో

మరేం చేసేది? నాదగ్గర డబ్బుల్లేవు... బంతులు కావాలి! నువ్వు అన్నం తినకపోతివి.

సుశీల

యిప్పుడు వాళ్ళేం చేస్తారు యివి కొన్నది? పిచ్చివాడా!

కిశోర్

తిను అక్కా! నేను వొలిచిపెడతాగా [చక్రకేళీ వొలిచి, అక్క నోటికి అందిస్తుంటాడు]

సుశీల

అదేమిటి రామన్నా? నీకు [illegible]

రామన్న

[illegible] కొళ్ళాడం. [illegible] [illegible] [illegible].

సుశీల

ఆస్పత్రికి తీసుకెళ్ళలేదా?

రామన్న

[illegible]

సుశీల

[illegible]?

రామన్న

పెద్దపెద్దోళ్ళు మా మొగాలు సూత్తారా తల్లీ! [illegible] పెద్దోళ్ళ యిళ్ళకే [illegible]. [illegible] మదెరకం [illegible]

కొచ్చా ... చూసి యింజక్షను నివ్వాలి పది రూపాయ లౌతుందన్నాడు. అయ్యోరిని అడుక్కుపోదామని వచ్చాను-

కిశోర్

[సుశీలతో] అమ్మ నడిగితే యివ్వదూ? పదేగా...

సుశీల

అమ్మో! వొద్దు వొద్దు! కోప్పడుతుంది

[కాశికాంబ ప్రవేశిస్తుంది]

కాశికాంబ

యేమిటీ రామన్నా! ఏదో పనిమీద వచ్చావే?

రామన్న

అమ్మగారూ: రంగడికి పురుగు కుట్టుకుంది. మీరు యిప్పించినట్టు పది రూపాయిలుంటే యివ్వండి. డాక్టరుకిచ్చి మందిప్పించుకుంటా. రేపు మగతాలో మినహాయించుకుందురు.

కాశికాంబ

యిదుగో చూడూ! రామన్నా! అయ్యేదికాక మానదు. ఆకాస్తా ఆయుస్సు గట్టిగావుంటే యేమందూ అక్కర్లేదు. లేకపోతే దెంతఖర్చుపెట్టి యెన్ని మందులిప్పించీ యేంలాభంలేదు. సుబ్బ

బ్రాహ్మణ్యుడికి దణ్ణంపెట్టుకోండి-తిరపతి వెంకటేశ్వర్లుకు ముడుపు గట్టండి. పోలేరమ్మకు మొక్కోండి-పో పాపం! ఆకాలమయింది.
(లోపలికి వెళ్లిపోతుంది)

రామన్న

(కన్నీళ్లతో) సుశీలమ్మగారు! వెళ్లొస్తాను

సుశీల

వుండు రామన్నా! నేనుకూడా వస్తున్నాను

కిశోర్

ఎక్కడికి క్యాయ్! అన్నం తినకుండా యిప్పుడు?

సుశీల

మన రామన్న యింటికి

కిశోర్

యెందుకూ? రంగడిని చూచిరావడానికా?

సుశీల

చూసి మందిప్పించి వస్తాను

రామన్న

లాభంలేదు తల్లీ! వొట్టిమాటలతో వొయిద్దుగుడు పెట్టె తెరవడు

[illegible]

నేను తెరిపించుతా [illegible] ! వెళ్లు [illegible]

[illegible]

నేనూ వస్తావ [illegible] చేసు [illegible] తీసి వేసుకుంటాను)

[ముగ్గురూ తో [illegible] లోపల నుంచి లక్ష్మి ప్రవేశిస్తుంది.]

లక్ష్మి

అమ్మగారు [illegible] ! ([illegible] చూచి) యీడ [illegible] లేక, ([illegible]) !

[కాశి [illegible]]

[illegible]

యెక్కడికి పోయినట్టువీళ్లు? [illegible] రామునింటికే వెళ్లుంటారు. [illegible] నారాయణా అంటూ వీరిగూడా [illegible] ఎప్పుడుబడితే అప్పుడు [illegible] యింకా యీవూళ్లో [illegible] ?

కాళికాంబ

చాలా రోజుల్నించీ అడుగుతున్నావ్ ! యిదుగో యీపాత జాకెట్ తీసుకోవే (యిస్తూ) వొస్తున్నారేమో చూడు !

లక్ష్మి

అదుగో బుల్లిబాబుగారు !

[కిశోర్ : పరుగెత్తుకుంటూవస్తాడు]

కాళికాంబ

రా ! నాన్నా ! రా ! యీ వేళప్పుడు యెక్కడికి వెళ్లావ్ ? ఆ రాక్షసిపిల్ల నిన్నెక్కడికి తీసికెళ్లింది ? అదేదీ ?

లక్ష్మి

అదుగో ! అమ్మగారు కిటికీప్రక్కన నుంచున్నారు.

[సుశీల మెల్లమెల్లగా వస్తుంది చేతులకు గాజుల్లేవు]

కిశోర్

రా ! అక్కా ! రా! సందేహిస్తావెందుకూ ?

కాళికాంబ

యేమమ్మా ! సుశీలా మహారాణీ ! అయినాయా పెత్తనాలు ?

యిప్పటికయినా యిల్లు కనిపించిందా... పొయ్యేవానివి పోక వాణ్ణికూడా తీసుకెళ్ళావెందుకూ? తా చెడ్డకోతి వనమంతా చెరిచిందిట...

కిశోర్

అమ్మా! అక్కను నువ్వేమీ అనకే-అక్క చాల మంచిదే...

కాళికాంబ

(సుశీలను గద్దమాయిస్తూ) చెప్పవేం నీవెక్కడికి పోయినావే!

సుశీల

పాలేరు రామన్న యింటికి వెళ్ళివొచ్చాం, తమ్ముడూ నేనూ -

కాళికాంబ

ఎందుకూ...ఏం వెలగబెట్టటానికి?

కిశోర్

రంగడు లేడూ...మన రంగడు - వాడికి జబ్బుచేసింది గా - డాక్టరు డబ్బివ్వందే మందివ్వనన్నాడే... అంటేనూ... అంటేనూ...అక్క...

[సుశీల కిశోరుని దగ్గరకు తీసుకుని నోరుమూస్తుంది]

కాళికాంబ

(కిశోరును తనదగ్గరికి లాక్కొని) యిదిగో సుశీ...యీ రోజు

మొదలు మా అమ్మాయిని ముట్టుకున్నావా. మర్యాదక్కాదు.-

[సుశీల ఏడుస్తూ కన్నీళ్లు తుడుచుకుంటుంది. లక్ష్మి సుశీల చేతులకు గాజుల్లేవని సైగజేస్తుంది]

కాళికాంబ

అదేమిటే...నీ గాజులేవే...ఏం చేశావే? ఏవే?

సుశీల

(భయపడుతూ) డా...క్ట...రు...కు...ఇ...చ్చా...ను

కాళికాంబ

వొళ్లు తెలిసే మాట్లాడుతున్నావా? కలవరిస్తున్నావా?

లక్ష్మి

అంటే కోపంగాని ఆడపిల్లన్నాక కొంతంత అదుపూ అగ్గే వుండాలి అమ్మగారూ...

కిశోర్

పోనేయ్ లక్ష్మీ! నువ్వు నోరెత్తావా తంతాను. అయితే అమ్మా! అక్క చేసిన పనిలో తప్పేముందే...

కాళికాంబ

తప్పా...తప్పున్నరా...ఫీజుకింద గాజులు దూసియిస్తారుటే?

కిశోర్

మరి రాముడు మనపాలిరాదు... మనం కాకపోతే ఆపదలో ఆదుకుంటారే వాళ్ళెవరున్నారే... పాపం రంగడమ్మ ఒకటే యేడుస్తుంటే-రంగణ్ణి చూస్తే అక్క గుండెలు కరిగిపోయినై.

కాళికాంబ

కరిగిపోతై మరి కరిగిపోవూ... ఆనాళ రంగణ్ణిచూచి కరిగిపోతై-రేపు బజార్లో పాడ్యోల్లు రంగణ్ణిచూచి కరిగిపోతై... యింకేం... యీవిడ గారి గుండెలు యెట్లా కరిగిపోతుంటే... మనింట్లో వెండిబంగారాలు కరిగిపోతుంట్యాయ్...

సుశీల

(కొంచెం ధైర్యంగా) యీనగలు మా అమ్మవి ... వీటిని నా యిష్టం వచ్చినట్లు వాడుకోను నాకు అధికారంవుంది.

కాళికాంబ

అంతటితో గుర్రాన్ని కట్టెయ్యి... యీడొచ్చిన పిల్లవి... సిగ్గా శరమా... యీపాటప్పుడు పెత్తనాలకు పోతావా... యెక్కడ బట్టినా యేమని చెప్పుకుంటున్నారో తెలుసా... నన్ను చెప్పకోరేం... నన్ను చెప్పకోరేమంటా...

లక్ష్మి.

నన్నుమాత్రం చెప్పకుంటున్నారా అమ్మా! తప్పంటేగా

కిశోర్

అదేంటే అమ్మా! అట్లా అరుస్తావు... అక్క యెంతచక్కగా మాట్లాడుతుంది? నువ్వేమో గ్రుడ్లు త్రిప్పుతూ...శక్తి లాగా... నీ ముఖంచూస్తే నాకు భయమేస్తోంది. అయినా అక్కని ఏం చెప్పుకుంటున్నారు - ఎక్కడబట్టినా... ఎంతో మంచిదనుకుంటున్నారు-ఎంతో మెచ్చుకుంటున్నారు.

కాళికాంబ

దీని మంచితనం మండినట్టేవుంది...

సుశీల

(ధైర్యంగా) ఏమి టీ అనవసర ప్రసంగాలు?

కాళికాంబ

ఛీ! నోరుముయ్యి [చెంపమీద కొడుతుంది]

సుశీల

అమ్మా... [గ్రుడ్లవెంట నీళ్ళు తిరుగుతై]
[కిశోర్, అక్కా అంటూ సుశీలను కౌగిలించుకుంటాడు]

కాళికాంబ

అయినన్ని రానీ—టకటకా తేల్చేస్తాను.
[బలవంతంగా కిశోరుని లాక్కుపోతుంది]

కిశోర్

చూడు అక్కా! వీళ్ళు బలవంతంగా పైకిలాక్కుపోతున్నారు

[అక్కో శాలికాంబా కిశోరును పైకి తీసుకుపోతారు]

సుశీల

(వెక్కి వెక్కి యేడుస్తూ) వెళ్ళిపోయినారు...అంతా వెళ్ళి పోయినారు...వొక్కదాన్నే...ఒంటరిగా ... వొదలిపెట్టి అంతా పైకి వెళ్ళిపోయినారు. నాన్న మదరాసులో వున్నాడు. చిట్టినాన్న కిశోరు ఏం చేస్తాడు...నామూలకంగా కిశోరు కూడా...నాకింకా యీయింట్లో యెవరున్నారూ... యేముంది... చెప్పుకుంటున్నారుట...యేం తప్పు చేశానని [తల్లి ఫోట్లో వైపుచూస్తూ] అమ్మా! అమ్మా! నువ్వు బ్రతి కుంటే...మా అమ్మవు నువ్వే బ్రతికుంటే...నీకన్న బిడ్డకి కష్టాలు రావుగదా...అమ్మా! అమ్మా! ఎక్కడున్నా వమ్మా! ఎక్కడికి పోయినావమ్మా! నన్ను యీ రాక్షస లోకంలో తల్లిలేని బిడ్డను చేసి దేవతల లోకంలోకి వెళ్ళి కూర్చున్నావా... ఎట్లావుండేది యీ యింట్లో... నాన్న వచ్చిందాకా...ఊహూఁ...నాన్నమాత్రం యేమంటాడు పోవాలిసిందే...ఎక్కడికి...ఎక్కడికో...ఎక్కడికయినా సరే పోవాలిసిందే...తప్పదు...

[మెల్లిగా సూట్ కేస్ తీసుకుని గుడ్డలు సర్దుకుంటుంది...
అమ్మ ఫోటో అంగలో పెట్టుకుంటుంది. ఒక కాగితంమీద
ఏవో నాలుగు ముక్కలు వ్రాసి బల్లమీద పెడుతుంది]

కిశోర్! కిశోర్! నీఅక్క వెళ్ళిపోతున్నది. పోతున్నది
నాన్నా-బుజ్జీ గులాబీ మాలతీ జాగ్రత్త...నన్ను మరచి
పోతావా నాన్నా...

[ఏడుస్తూ వెనక్కి తిరిగి తిరిగి చూస్తూ పోలేక పోలేక
పెట్టెపట్టుకు వెళ్ళిపోతుంది. సుశీల సర్దినబట్టలూ శాలువా
నవారు మంచంమీద కుప్పగా పడివుంటాయి. కిశోరు పళ్లెం
నిండా ఫలహారాలు పెట్టుకుని తొందర తొందరగా వస్తాడు]

కిశోర్

(మెల్లిగా) అక్కా! అక్కా! (కొంచెం పెద్దగా)
అక్కా! అక్కా! [అటూ యిటూ చూస్తూ మంచందగ్గరకు
వచ్చి] లేలే... ఎందుకు పడుకున్నావు శాలువాకప్పుకొని...
యివిగో చూడు... ఎన్ని తెచ్చానో... లే అమ్మా! యిద్దరం
కూర్చుని తిందాం... లేవవేం... అమ్మ నిద్రపోయిందలే...
లక్ష్మి దొడ్లో అంట్లు తోముతూంది... అమ్మను నిద్రపోనిచ్చి
చప్పుడు కాకుండా బీరువాతీసి యివన్నీ తీసుకొచ్చా నీకోసం.
ఎందుకు యిలా పడుకున్నావ్... నాకు తెలుసులే, కోప
మొచ్చింది తమ్ముడిమీద. నిన్నువొదిలిపెట్టి పోయి నాన్నీ-

మరేం చేసేది చెప్పు... వళ్ళు రాక్షసుల్లాగా రెక్కలు పుచ్చుకుని లాక్కెళ్ళారు... మరి నిన్న యెప్పుడు తిన్నావో కాస్త అన్నం... యివాళంతా ఉపవాసమే నాయె... బల్లమీద పళ్లు బల్లమీదనే వున్నాయ్... ఆకలెయ్యడం లేదూ... లేవవూ... [పళ్ళెం బల్లమీద పెట్టి దగ్గరికి వస్తాడు] యేమిటమ్మా యీ నిద్ర... [శాలువా తీస్తాడు-దిండ్లూ, గుడ్డలూ] అయ్యో! అక్కేదీ... అక్కేదీ... అక్కా! అక్కా! యేదీ... యేదీ... యెక్కడికి పోయింది... యీ బల్ల మీద... ఏదో కాగితం వుందే... అచ్చంగా అక్క అక్షరాలే... (తీసి చదువుతాడు) "నాన్నగారికి నమస్కారాలు. నేను వెళ్ళిపోతున్నా. నన్ను క్షమించండి - అమ్మకు వందనాలు - కిశోరుకు ముద్దులు-

ఇట్లు మీ కుమారి

సుశీల"

అక్కా! అక్కా! [పెద్దగా కేక వేస్తూ పడిపోతాడు]

[కాళికాంబా లక్ష్మి చెరో ప్రక్కనుంచీ పరుగెత్తుకొస్తారు]

కాళికాంబ

యిదేమిటే? యిదేమిటే? నాన్నా! నాన్నా! అయ్యో పలకడేమే -. (శోధిస్తూ) సుశీ! సుశీ! యెక్కడుంది! ఆ

కరుణామయి

రాక్షసి పిల్ల మా బాబు కేదో చేసిపోయింది. మా బంగారు తండ్రి కేదో మందు పెట్టిపోయింది. యీ పళ్ళెం నిండా యీ ఫలహారా లెక్కడివే? అయ్యో! వొసేయ్! లక్ష్మి! బండ లా గా కదల వేమే? డాక్టర్ని పిలుచుకురా వే పోవే పోవే... పరుగెత్తవే.

లక్ష్మి

అమ్మా! తిరుపతి వెంకటేశుడికి ముడుపు-కట్టుకోండి! పోలే రమ్మకు మొక్కుకోండి! యీరబద్దుడికి...

కాళికాంబ

ఛీ - ముందు - డాక్టరింటికి పరుగెత్తవే -
[లక్ష్మి హడావుడిగా పరుగెత్తుంది. కాళికాంబ కిశోరును వొళ్ళోకి తీసుకుంటూ వుంటుంది]

[తెర గబ గబ]

మూడో దృశ్యం

[సమయం సాయంత్రం ఆరుగంటలు - గోపాలరావుగారి మేడ. మంచం మీద కిశోర్ పడివుంటాడు. గోపాలరావూ కాళికాంబా దిగులు ముఖాలతో ఉపచారాలు చేస్తుంటారు. మంచం ప్రక్కన గుండ్రటిబల్ల. దాని మీద మందు సీసాలు గ్లాసు పెట్టివుంటాయ్. లక్ష్మి విసురుతూ ఉంటుంది.]

కాళికాంబ

(మందు గ్లాసులో పోసి యిస్తూ) నాన్నా: లే - తాగెయ్ -

కిశోర్

(పిచ్చిగా చూస్తూ) అక్కా - అక్కా - (లేస్తాడు)

కాళికాంబ

వొస్తుంది నాన్నా! వొస్తుంది... లే! మందు తాగు -

కిశోర్

(గ్లాసులోకి చూస్తూ) అదుగో అక్క - గ్లాసులో వుంది. అయ్యో - పోయింది - పోయింది... ఛీ - నాకు వద్దు - (నెట్టేసి మళ్లీ పడుకుంటాడు)

గోపాలరావు

ఎంత పని జరిగింది... చేతులారా కష్టాలు కొనుక్కొచ్చావు.

కాళికాంబ

క్షమించండి. ఇంతలో ఇంత మునుగుతుందని నేనుమాత్రం కలగన్నానా-ఏదో పెద్దదాన్ని గనుక మాటవరసకు సుశీలను కాస్త భయపెట్టటమేమిటి-ఆ పిల్ల అట్లా యిల్లువొదిలి వెళ్లిపోవడమేమిటి...నా బంగారుతండ్రికి యీఅవస్థయేమిటి... అయ్యో! నా బిడ్డ-ఈ రెండు మూడురోజుల్లోనే చిక్కి శల్యమై యెట్లా మంచాని కరుచుకు పోయినాడో చూడండి-అయ్యో! సుశీలమ్మతల్లీ! ఎంత అన్యాయం చేశావమ్మా!

గోపాలరావు

అది అభిమానం గల పిల్ల-మాటపడదు-నీకు తెలియదూ?

కాళికాంబ

నేను కొంచెం నోటితొందరదాన్ని. నాస్వభావం మాత్రం మీకు తెలియదూ! ఇంతకూ ఖర్మ-ఖర్మ యిలాగుంది-

లక్ష్మి

అయ్యగారు! వొయిద్దిగుడు గారు వొస్తున్నాడు...

[భైరవభట్టు వస్తాడు. మెల్లో రుద్రాక్షదండలు. ముఖాన కానీ వెడల్పు కుంకుంబొట్టు. చేతులో తాటాకు పుస్తకం-సంచి.]

గోపాలరావు

రండి కూర్చోండి భట్టుగారూ! లక్ష్మి! కుర్చీయిటు వెయ్యవే!

[లక్ష్మి కుర్చీ వేస్తుంది. కాళికాంబ లేచి నుంచుంటుంది]

భైరవభట్టు

(సూర్యుని) యితడేనా మీ చిన్నవాడు -

గోపాలరావు

దయచేసి కొంచెం చూడండి. పైచేష్ట అని అనుమానంగా...

భైరవభట్టు

జై! పాతాళ భైరవి! (కిశోర్ ముఖముపై విభూతి మంత్రించి చల్లుతూ) - గోపాలరావు గారూ! యిది నిజంగా నూటికి నూరుపాళ్ళు దయ్యమేనండీ. యీ దయ్యాలల్లో నానా రకాలూ - నాటు దయ్యాలూ - పైవేటు దయ్యాలూ - విదేశీ దయ్యాలూ - స్వదేశీదయ్యాలూ - ఎరుకలదయ్యాలూ - ఏనాదిదయ్యాలూ - వర్గాలు - మొత్తం అష్టోత్తరశతం. అందులో యిది పక్కాఅంగాడీ దయ్యం. చాలా కష్ట సాధ్యం - గ్రహించారా ?

కిశోర్

అక్కా! రావేం - రావేం - ఎక్కడున్నావ్ - నిన్ను వీళ్లు మింగేశారా - పొండి పొండి - మా అక్కను తీసుకురండి -

భైరవభట్టు

అదుగో చూశారా ఆ ప్రలాపాలు - ఇవన్నీ దాని లక్షణాలే

కిశోర్

(ఒక్కసారి లేచి) వోరేయ్! గడ్డం వూడుతుంది - దయ్యం యెక రికిరా వెధవా! దిక్కుమాలిన గండభేరుండ. మొహంమూ నువ్వూ - పో - మాఅక్కను తీసుకురా- షో - షోకషోతే పిల్లినై నీ గుడ్లు పీకేస్తాను (గడ్డం పట్టుకుని గుంజుతాడు)

గోపాలరావు

తప్పు తప్పు-వొద్దులు నాన్నా! వొద్దులు-భట్టుగారు కదూ.

కిశోర్

(వెక్కిలిగా) ఏం భట్టు-కొండుభట్టు-నేతిబొట్టు - చింపిరిజుట్టు-మ్యావ్-మ్యావ్-మ్యావ్-కోకిలనై ....

కాళికాంబ

అయ్యో! తండ్రీ! యివన్నీ అలంబాడీ లక్షణాలే కామాలె!

భైరవభట్టు

ఆహా! దీన్ని మారణహోమం చేసి మట్టిలో పూడ్చిపెట్టి పగిలోళ్లను బలివ్వాలి. జపాలు చెయ్యాలి-బింబెనాదాలు మోగించాలి - ఏతదర్థం అర్థమణుగు, ఆవునెయ్యా, అగవైనిమ్మకాయలూ - మానెడు పసుపూ........

కిశోర్

హోమంచేస్తావుట్రా పీనుగా! చంపేస్తా నోరెత్తావాఅంటే

గోపాలరావు

పూరుకో నాన్నా! భట్టుగారూ! ఉదయం ఏడుగంటలకు దయచెయ్యండి. అన్నీ సిద్ధపరిచి వుంచుతాను.

[భట్టుపోతాడు. కాళికాంబ దగ్గరికివచ్చి కూర్చుంటుంది.]

కిశోర్

అక్కా వచ్చిందా - అక్కా - ఏదీ - ఏదీ -

కాళికాంబ

వొస్తుంది నాన్నా! వొస్తుంది! ఏమండీ! అన్నిచోట్లకూ టెలిగ్రాములు యిచ్చారా! మనుషుల్ని పంపారా వాళ్ళకు-

గోపాలరావు

అందరికీ టెలిగ్రాము లిచ్చాను - అన్ని పత్రికల్లోనూ ప్రకటన చేయించాను. యింతవరకూ యేమీ జాడా తెలియలేదు. అరుగో డాక్టరుగారు......

[డాక్టర వస్తాడు. చేతులోతోలుసంచి- మెళ్లోస్టెతస్కోపు]

గోపాలరావు

రండిసార్! కూర్చోండి! (కుర్చీ చూపిస్తాడు)

డాక్టరు

(థర్మామీటర్ పెట్టిచూస్తూ) బంతిలా వుంచేసుర్రా జే!

గోపాలరావు

చాలా విచిత్రంగా ఉందండీ యీజబ్బు.

డాక్టరు

హండ్రెడ్ త్రీ వుంది. (గుండెపరీక్ష చేస్తూ) యాస్-యాస్-ఇది హిస్టీరియా సార్! మాంచి ఘాటయిన యింజెక్షన్లు యివ్వాలి.

కాళికాంబ

అమ్మో! సూదులు గుచ్చుతారా మా నాన్నకు!

కిశోర్

(పిచ్చిగా) నాకు సూదులు గుచ్చేవాడెవడ్రా-వాడి గొంతులో గుచ్చుకోమను - మీరంతా మా అక్కను మింగేశారు - నేను మిమ్మల్ని గుటుక్కున మింగేస్తాను - హూ - హూ - హూ

డాక్టరు

(చీటీవ్రాసి) గావుగారూ! తెప్పించి వుంచండి. నేను మళ్ళీ రాత్రికి వస్తాను (వెళ్ళిపోతాడు)

కిశోర్

చందమామా - చందమామా - అక్కాయ్! పాఠంవప్పగించేదీ - చెవులు మెలేస్తావమ్మా - మైదాక్ మేఁ - హిమా

లయ్ పహాడ్ - ఖేల్ రహా హై - ఛీ - హిందీ పున కెందుకూ -
లాయరునై - డాక్టరునై - కలెక్టరునై - కండెక్టరునై -
ఐ - ఐ - ఐ - [కూనిరాగాలు తీస్తుంటాడు]

గోపాలరావు

అరుగో ఆచార్యులుగారు వొస్తున్నారు. వూరుకో నాన్నా!

కిశోర్

యే ఆచార్లు - భీష్మాచార్లా - విలువిద్య నేర్పుతాడా...
[రామాచార్యులుగారు వస్తాడు - [చేతిలో మందు పెట్టె -
పాన్నకర్ర - కిశోరు చెయ్యిపుచ్చుకుని నాడిపరీక్ష చేస్తాడు]

రామాచార్యులు

నాలిక తెరువు నాయనా కొంచెం... యింకా - యింకా-

కిశోర్

(నోరుతెరిచి) చూసుకో - చూసుకో - బాగా చూసుకో -
నా నోట్లో ఏముంది - నేను మింగేశాననుకున్నావా... వీళ్ళే
మింగేశారు మాఅక్కని - చూసుకో - చూసుకో-

రామాచార్యులు

"శరీరే జర్జరీభూతే వ్యాధిగ్రస్తేకళేబరే" ఈమాత్ర...

కిశోర్

నీమాత్ర ఎవడికి కావాలి - నోట్లోవేస్తావుగా - వేళ్లుకొరి
కేస్తాను-నమిలేస్తాను-మింగేస్తాను - మ్యావ్ - మ్యావ్ -

కాళికాంబ

ఆచార్లుగారూ - అసలు వ్యాధి ఏమిటంటారు అబ్బాయికి?

రామాచార్యులు

ఇలా చూపూ యీ చేష్టలూ చూస్తే యిది నిజంగా సన్నిపాత మే-చేతినాడి - కోడివలె - పావురమువలె - తీతువుపిట్టవలె నడుస్తున్నది. దీనికి సన్నిపాతభైరవిలో - వాతరాక్షసం మిళితంచేసి - వారంరోజులు దొండాకుపసరుతో ప్రయోగించాలి, పిత్తంలో వాతం క్షుంభించింది.

కిశోర్

క్షుంభించడమేంటి నీబొండ-సన్నిపాతమూ లేదు నీ శ్రాద్ధమూ లేదు - పో - కూ కూ - కుక్కురుకూ...

కాళికాంబ

(కిశోరు నోరుమూసి) తప్పు నాన్నా! తప్పు. అలా అన కూడదు - కొంచెం సేపు కళ్ళుమూసుకు పడుకో.

కిశోర్

అక్కయేదీ? అక్క - ఎప్పుడొస్తుంది.

గోపాలరావు

వస్తుంది నాన్నా! వస్తుంది - పడుకో - కొంచెంసేపు.

[కిశోర్ నిద్ర నటిస్తాడు. బసుటకానుహోరన్ చప్పుడు]

గోపాలరావు

యెవరో వచ్చినట్టుంచే - లక్ష్మీ! చూడు

[లక్ష్మి క్రిందికి వెళ్ళుతుంది.]

రామాచార్యులు

అమ్మాయి సుశీలమ్మ యేదండీ కనబడలేదు.

గోపాలరావు

ఆచార్లుగారూ! ఏం చెప్పమంటారు? ఆ తల్లి మూడురోజు లయింది ఎక్కడికి పోయిందో జాడ తెలియదు. అప్పటి నుంచే అబ్బాయి యీ విధంగా........................

కాళికాంబ

చిలకా గోరంకల్లాగా అనుకుంటుండే వాళ్ళిద్దరూను. ఎక్కడికి పోయిందో — పిచ్చితల్లి —

[సరోజినీదేవీ సుశీలా వస్తారు. సుశీల లేడీడాక్టరు వేషంలో వుంటుంది. తలమీద టోపీ. చేతులో స్టెతస్కోపు]

గోపాలరావు

దయచెయ్యండి...తమ పరిచయం—

సరోజినీదేవి

మాది గుంటూరు-ఆంధ్ర రత్న జాతీయ కళాశాల...

గోపాలరావు

ఓహో! ప్రిన్సిపాల్ సరోజినీదేవి గారా-నమస్తే! వీరెవరు...

సరోజినీదేవి

వీరు ఒక డాక్టరుగారు - వీరి పేరు కరుణామయి. ప్రస్తుతం మాకళాశాలలోనే వుంటున్నారు. ఈరోజు పత్రికలో మీప్రకటన చూసి చూద్దామని వొచ్చాం.

గోపాలరావు

అంతకంటె కావలసిందేముంది. ట్రీట్ చేయించండి.

సరోజినీదేవి

డాక్టర్! యీ పేషంటును దయచేసి పరీక్షించండి. ఈ దుర వాణ్ణి మీరు హృదయపూర్వకంగా చూడాలి-మీ సోదరుడే అనుకోండి -

సుశీల

యస్. [స్టెతస్కోపు తీసి ప్రిన్సిపాలువైపు చూస్తుంది]

సరోజినీదేవి

చూడండి రావుగారూ! మా డాక్టరుగారి కొక నియమ ముంది. వారు ట్రీట్ మెంటు యిచ్చేసమయంలో ఎవ్వరూ ఉండటానికి వీల్లేదు. నా మనవేమంటే మనమంతా అవతలికి వెళ్లిపోవాలి.

రామాచార్యులు

(చేతులు త్రిప్పుతూ) మహామహా కోమ్ములుదిరిగిన భిషగ్రత్న ఆయుర్వేద వైద్యశిఖామణులంతా వారితోచక తల్లక్రిం

దాతున్నాం, యిక యీ బిడ గారు నయం చేస్తుంది మహా మహా!

కాళికాంబ

ఆ చేసేదేమిటో నా యెరుగుటనే చెయ్యమనండి. మా అబ్బాయిని వొదిలి నేను పోను. రహస్యం దేనికి... ఇందుట్లో...

గోపాలరావు

చూడూ! వారు ఎంతో దూరం నుంచి వచ్చారు. నువ్విలా పట్టుబడితే వారు వెళ్ళిపోతారు. మనకోసం మనింటికి వచ్చిన వారికి అమర్యాద చెయ్యవచ్చా - ఇప్పుడే మళ్ళీవద్దాం - ఆచార్లుగారూ! దయ చెయ్యండి. ప్రిన్సిపాల్ గారూ-రండి.

[అందరూ క్రిందికి వెళ్ళుతారు - సుశీల టక టకా మంచం దగ్గరకు వచ్చి కిశోర్ దగ్గర కూర్చుంటుంది]

కిశోర్

(నిద్రలో) అక్కా - వచ్చావా - ఆకాశంలోనుంచి మబ్బు గుర్రాలు దిగివచ్చావా-రా - కూర్చో -

సుశీల

[గడ్డం పుచ్చుకుని కళ్ళల్లోకి చూస్తూ] కిశోర్!

కిశోర్

చందమామరా వే... జాబిల్లి రావే... (కలువరిస్తాడు)

సుశీల

చూడు-నా వైపు చూడు-ఒక్క మాటు-ఏవీ నీ చేతులు -

కిశోర్

ఎందుకూ నూగాలు పొడవడానికా?

సుశీ -

ఛీ! నూగుల్లేవు నబ్బానాలూ లేవు - భయంతోటిలే చూపు

కిశోర్

మరేంచేస్తావ్? చెప్పు - చెప్పు - చెప్పవేం?

సుశీల

మందిచ్చి నయంచేస్తాను - తెలిసిందా -

కిశోర్

ఛీ ఛీ-మందేమిటి? నాకేమన్నా పిచ్చా? నాకెందుకూ మందు-

సుశీల

మందొద్దూ - మరేంకావాలి?

కిశోర్

అక్కకావాలి - అక్క - తెలిసిందా...

సుశీల

అయితే మీఅక్క ఎక్కడికిపోయింది?

కిశోర్

ఎక్కడికి పోయిందా (పైకిచూపిస్తూ) అదుగో అక్కడికి పోయింది. పోపో - తీసుకురా పో - చంపేస్తా - పోవేం -

సుశీల

(మెల్లగా లేవదీస్తూ) నువ్వు లేచి కూర్చుంటే తీసుకొస్తా-

కిశోర్

ఏదీ ఎక్కడుంది - ఏదీ - ఏదీ - ఈ టోపీలో దాచిపెట్టావా- [సుశీల తలమీద టోపీ లాక్కుని దాంట్లో చెయ్యిపెట్టి వెతుకుతూ] ఏదీ-లేదే- వుత్తదే - వెధవ దొంగ వేషాలూ నువ్వు-

సుశీల

దొంగ వేషం కాదు- దొర వేషం వేశావయ్యా!

కిశోర్

అయితే మరెక్కడుంది మా అక్క- [అటుయిటు చూస్తాడు]

సుశీల

యిక్కడే వుంది - నీ దగ్గరే వుంది - నీదగ్గరే-

కిశోర్

అక్కా! వో అక్కా - ఏదీ పలకలేదే - ఎక్కడా?

సుశీల

యింకా - యింకా పెద్దగా పిలవాలి. యింకా -

కిశోర్

అక్కా - వో అక్కా - వో సుశీలక్కా! ...

[క్రిందనుంచి కాళికాంబ పరుగెత్తుకువస్తుంది. సుశీల పొమ్మని సైగ చేస్తుంది. కాళికాంబ కష్టంగా పోతుంది]

సుశీల

[చేతులుముద్దుపెట్టుకుని] కిశోర్! ఇటు చూడు - [కన్నీళ్ళు]

కిశోర్

నువ్వెందుకో ఏడుస్తున్నావ్! అక్క చచ్చిపోయిందా ?

సుశీల

లేదు నాన్నా! మీ అక్క బ్రతికే వుంది—

కిశోర్

తీసుకురాపో - హిందీ నేర్చుకోవాలి...తొందరగా-

సుశీల

ఇప్పుడే తీసుకొస్తాను, చూడు. నువ్వు కదలకుండా యిక్కడే కూర్చునివుండాలి. అల్లరి చేస్తే అక్క రాదు - సరేనా -
[ప్రక్కగదిలోకి మెల్లి మెల్లిగా వెళ్లిపోతుంది]

కిశోర్

[చేతులుచాచి] డాక్టర్! డాక్టర్! ఎక్కడికి పోయినావ్ - రా - రా - మాట్లాడు - నువ్వుమాట్లాడుతుంటే - నీపెదిమలు కదులుతూ వుంటే నాకు ఎంతో ఆనందంగా వుంది. నువ్వు చాలా మంచి డాక్టరువు-నీకళ్ళు- నీ చేతులు-చూస్తే నాకేమిటో జ్ఞాపకం వస్తూంది. డాక్టర్ ! నువ్వెక్కడికీ పోవద్దు - నా మంచం మీద కూర్చో దా-దా-కూర్చో

[సుశీల మామూలు వేషంతో పాడుతూ వస్తుంది]

సుశీల

కోకిలనై - వసంత కోకిలనై -

కూ - కూ - కూ - కూ

[కిశోర్ కన్నార్పకుండా సుశీలకేసి చూస్తుంటాడు]

సుశీల

అందాలు చిందేటి చందమామా! ఆడు

కుందాము రావోయి చందమామా!

కిశోర్

(లేచి) వుండు - వుండు - పాడబోకు, నాకేదో - నాకేదో గుర్తొస్తున్నది. ఆగు - ఆగు - ఎవరు నువ్వు - ఈ పాటలూ - ఈ మాటలూ - ఎప్పుడో - ఎక్కడో - ఎవరో -

సుశీల

(దగ్గరకు తీసుకుని) నాన్నా! నేనెవరో కనుక్కో!

కిశోర్

నువ్వు - నువ్వు - ఎవరు నువ్వు - ఉండు - ఉండు

సుశీ

(బుగ్గ మీద వేళ్ళతో రాస్తూ) కిశోర్! మరచిపొయ్యావా- మన గులాబీ - మన బుజ్జీ - మల్లిపందిరీ - చూడు నాన్నా —

కిశోర్

(సుశీల చేతులు పట్టుకొని) నీ చేతులకు గాజులుకూడా వున్నయ్యే–మా అక్క చేతులకూడా వుండేవి గాజులు - మా అక్క చేతులు పెట్టుకొచ్చావా. [పిచ్చిగా చూస్తాడు]

సుశీల

కిశోర్! కిశోర్! ఈ పాట నీకు గుర్తుందా—

కరుణా మయమీ జగన్నాటకము
కనుగొనుడీ బాబూ! ఓ బాబూ!

(మెల్లి మెల్లిగా కిశోర్ ఆపాటే అందుకుంటాడు)

సుశీల

ఎంతబాగా పాడారు ఆ రోజు బిచ్చగాళ్ళపాట -

కిశోర్

అవును చిన్నపిల్లకూడా వచ్చింది - చిట్టి - చిట్టి -

సుశీల

కిశోర్! ఈపాట నీకు జ్ఞాపకం లేదూ.

వెండి గిన్నెలోన వేసి బువ్వెట్టుకొని
బంగారుగిన్నెలో పాయసం బోసుకొని
తిందాము రారోయి చందమామా!

పాడుకుందాము రావోయి చందమామా!
అందాలు చిందేటి చందమామా....

కిశోర్

వుండు-వుండు-ఈ పాట మా అక్క పాడేది. నీ గొంతంతా మా అక్క గొంతే - నీ ముఖమేదీ-ఏదీ నీ కళ్ళు - అక్కా-అక్కా! నువ్వేనా - నువ్వేనా - (కౌగిలించుకుంటాడు)

సుశీల

నేనే! నాన్నా! నేనే - వొచ్చాను- (ముద్దులు)

కిశోర్

(పెద్దగా) అక్క వొచ్చింది-మా అక్క వొచ్చింది-అమ్మా! అక్క వొచ్చింది. నాన్నా! అక్క వొచ్చింది.

[అందరూ పైకి పరుగెత్తుకు వస్తారు]

గోపాలరావు

(సుశీలనుచూచి) ఎవరు నాతల్లి సుశీల - నువ్వే- నువ్వే!

సుశీల

నాన్నా! నాన్నా! (కౌగిలించుకుంటుంది)

సరోజినీదేవి

చూడండి కాళికాంబగారూ! ఎందుకింకా సందేహం-సుశీల మీ బిడ్డ-అమ్మా! సుశీ! అమ్మ దగ్గిరికి పో.

సుశీల

అమ్మా! అమ్మా! నన్ను క్షమించవూ -

కాశీకాంబ

(సుశీలను బుజ్జగిస్తూ) చచ్చిపోయిందే నేను, ఉన్నదే, మీ అమ్మనుకో - దా! తల్లీ! దా! తమ్ముణ్ణి రక్షించుకో!

సుశీల

నిజంగా నువ్వు మా అమ్మవే! నేనుండగా మా చిట్టినాన్న కేం భయం - ఎంత బాధయినా తీసేస్తాను ఈ చేతుల్తో -

[కిశోర్ బుగ్గలు దువ్వుతుంది]

కిశోర్

ఎక్కడికి పోయినావక్కా నన్నువొదిలి!-బలే కలొచ్చింది, ఎంత మంచి కలనుకున్నావ్ - డాక్టర్లొచ్చారు - టోపీ లొచ్చాయి - కళ్ళజోళ్ళొచ్చాయ్-పిల్లికూన లొచ్చాయ్ - యింకా - యింకా -

గోపాలరావు

ప్రిన్సిపాల్ గారూ! ఇదంతా నాకు విచిత్రంగా వుంది. మా సుశీ యిక్కడికెలా వచ్చింది? మీ లేడీ డాక్టరెక్కడ! నా కళ్లను నేను నమ్మలేకున్నాను.

సరోజినీదేవి

వినండి - ఇంట్లోనుంచి వెళ్ళిపోయిన మీ సుశీలే కరుణా

మయి అనే పేరుతో మా కళాశాలలో ప్రవేశించింది. అక్కడినుంచి లేడీడాక్టరై మా యింటికి వచ్చి కిశోర్‌ను ట్రీట్ చేసింది. ఇప్పుడు మళ్ళీ మామూలు సుశీలై తమ్ముడితో ఆడుకుంటూంది. గుడ్ ఈవినింగ్ లేడీడాక్టర్ !

సుశీల

(నవ్వుతూ) గుడ్ ఈవినింగ్ ప్రిన్సిపాల్ !

గోపాలరావు

సరోజినీదేవిగారూ ! మీ మహోపకారం మరవలేను.

కిశోర్

ఇదంతా ఒక నాటకంలాగా వుంది నాకు...

సుశీల

నిజమే అంతా నాటకమే - జీవితమే ఒక చిత్రనాటకం.

[తెరలో బిచ్చగాడూ చిట్టీ కలిసి పాట]

కరుణా మయమిదీ జగన్నాటకము
కనుగొనుడీ బాబూ ! ఓ బాబూ !

... ...

[తెర ప్రశాంతంగా]

15290